

# నవభూమి హైదరాబాద్

15 మార్చి ,2025 శనివారం|పేజీలు:5

www.epaper.navabhoomi.in


# మండే ఎండలు

- పది రోజులపాటు ఉక్కపోత..వడగాల్పులు
- పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు
- మార్చినెలలోనే ఇలా..ఇక ఏప్రిల్‌లో ఎలా?
- 20 నుంచి 24 మధ్య అకాలవర్షాలకు ఛాన్స్
- రైతులు అప్రమత్తంగా ఉండాల్సిందేనంటున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. పది రోజులుగా సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను బేంబెలెత్తిస్తున్నాయి. మధ్యాహ్నం వేళ ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే గొడుగులు చేతపట్టుకుని రావాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉక్కపోత వేధిస్తోంది. హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉందంటే ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందోననే చర్చ మొదలైంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నా యని, రానున్న పది రోజుల్లో భిన్నమైన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ వెదర్ మెన్ షాకింగ్ న్యూస్ చెప్పాడు.



తెలంగాణలో మార్చి 19 వరకూ ఇదే విధంగా వేడిగాలులు, ఎండల ప్రభావం ఉంటుందని తెలంగాణ వెదర్ మెన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశాడు. అలాగే ఈనెల 20 నుంచి 24 మధ్య ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని తెలిపాడు. మార్చి 20 నుంచి అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు. అలాగే వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు సైతం చోటు చేసుకుంటాయంటూ ట్వీట్ చేశాడు. అలాగే అకాల వర్షాలతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినప్పటికీ రైతులకు మాత్రం నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించాడు. పంట నష్టం జరగకుండా రైతన్నలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించాడు.

మరోవైపు హైదరాబాద్‌లోనూ రానున్న రెండ్రోజుల పాటు 42 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మంచిర్యాల, జగిత్యాల, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో అలెర్ట్ జారీ అయిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అలాగే మరో 7 జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సాధారణం కంటే 3.3 సెల్సియస్ డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రలో చీకటిరోజు

## జగదీష్ రెడ్డిని సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ నేతల ఆందోళన

- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గు, సిగ్గు
- సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
- ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి
- బిఆర్ఎస్ నాయకుల అరెస్టు చేసి జీడిమెట్ల పోలీసుస్టేషన్‌కు తరలింపు



**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ లో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులుబడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు ఈరోజు కుత్బుల్లాపూర్



నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు





పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప.ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్




మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సూద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# హోలీ ముసుగులో గంజాయి విక్రయం

**హైదరాబాద్ మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** హోలీ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఉదయం నుంచీ రంగులు చల్లుకుంటూ వేడుక చేసుకుంటున్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు హోలీ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇక, మహానగరం హైదరాబాద్ విషయానికి వస్తే.. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు భిన్న సంస్కృతుల్లో హోలీ జరుపుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే అదునుగా అక్రమార్కులు తమ బుర్రలకు పదును పెడుతున్నారు. హోలీ వేళ డ్రగ్స్ అమ్మేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. రంగంలోకి దిగిన నగర పోలీసులు అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్ లోయర్ దూల్పేట్ మల్చిపురాలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్నా, పెద్దా, ఆగ, మగ అంతా కలిసి రంగులు చల్లుకుంటున్నారు. ఇదే అదునుగా గంజాయి విక్రేతలు కొత్త దారులు వెతికారు. ఈ మేరకు కుల్ఫీ ఐస్ క్రీమ్, బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి పెట్టి విక్రయాలు ప్రారంభించారు. అయితే డ్రగ్స్ విక్రయంపై సమాచారం అందుకున్న ఎక్సైజ్



పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టి కుల్ఫీ ఐస్ క్రీమ్ అమ్మే సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి పట్టుకున్నారు. నిందితుడి నుంచి గంజాయితో తయారు చేసిన కుల్ఫీ ఐస్ క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌నూ సీజ్ చేశారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా నిందితుడు వాటిని తయారు చేసిన విధానం చూసి పోలీసులే అవాక్కయ్యారు. కాగా, సత్యనారాయణను అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారి అంజిరెడ్డి తెలిపారు. సాధారణ సమయాలు, పండగల వేళ డ్రగ్స్ కొనుగోలు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని అంజిరెడ్డి సూచించారు

## పండుగలతో ఆహ్లాదం ఆధ్యాత్మికత వెల్లి విరుస్తుంది



**రాజేంద్రనగర్, నవభూమి ప్రతినిధి మార్చ్ 15-** పండుగలతో ఆహ్లాదం ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవులపల్లి లో శుక్రవారం హెూలీ పండుగ పురస్కరించుకొని హెూలీ పండగ సంబరాల్లో భాగంగా డివిజన్లోని శానిటేషన్ బృందం, ఎంటమాలజీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి కలిసి వారికి రంగులు పూస్తూ హెూలీ సంబరాలు జరుపుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పెంటర్ మాట్లాడుతూ నిత్యం మన కోసం కష్టపడే కార్మికుల అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఏడూ ఇలా జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తూ మరొకసారి కార్మికులందరికీ మరి ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని తెలిపారు

## మాజీ కార్పొరేటర్ పేదింటి కుటుంబానికి ఆర్థిక చేయూత



**నేరేడ్‌మెట్-నవభూమి:** ఓల్డ్ నేరేడు మేట్ పేదింటి కుటుంబానికి చేదిన అఖిల తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించడంతో, ఆర్థిక ఇబ్బందులు కలవడంతో,ఆ విషయం తెలుసుకున్న కార్యకర్తలు, మాజీ జగదీష్ గౌడ్ సంప్రదించడంతో పెల్లి విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ చేతుల మీదుగా 7000 రూపాయలు మరియు 100 కిలోల బియ్యం బస్తాలు మరియు నూనె ఇతర సామాన్లు అఖిల అమ్మమ్మ గారైన అండాలమ్మకు కాలనీ మహిళలతో కలిసి ఆర్థిక సాయం చేశారు, మల్కాజ్గిరి ప్రజల అండగా నేనుంటానని ఎవరు కూడా నిరాశ పడకూడదని ధైర్యం చెప్పడంతో కాలనీవాసులు చాలా సంతోషం అయ్యారు ఈ యొక్క కార్యక్రమంలో శ్యాంసుందర్, దాచపోయిన సాయినాథ్, జయరాం,నవీన్ గౌడ్, బాబా, భవాని, విజయలక్ష్మి, టింకు గౌడ్, శ్రీనాథ్, పద్మ, కల్పన, సరూప, జై శ్రీ, చోటు, సిద్ధు, విశాల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చిరుకానుక

**బూర్గంపాడు మార్చి 14 నవభూమి:** బూర్గంపాడు మండలంలో మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నాగూర్ ఘని ( హెూటల్ హనీఫ్ ) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల ప్రతిభను గుర్తించి రంజాన్ పండుగ సందర్భంగా కార్మికులకు చిరు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని, ఉదయం 6 గంటలకే విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీని శుభ్రపరచుటలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంతకీలకమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్, కటోర భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తూ రోజుకు 14 గంటల ఉపవాసం ఉంటూ దాదాపు 30 రోజులు పండుగను జరుపుకునే ముస్లిం సోదరులకు అల్లా మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరారు. రంజాన్ పవిత్రతను తెలిపారు. మనసును, శరీరాన్ని అదుపు చేస్తూ దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు మంచి జరగాలని అన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

■ పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యేలు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 14:** అల్వాల్ మున్సిపల్ పరిధిలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ అల్వాల్ లోని పంచశీల కాలనీలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు డీజే పాటలతో సహజసిద్ధమైన రంగులతో రెయిన్ డ్యాన్సులతో ప్రేక్షకులను అలరించారు చిన్న పెద్ద లేకుండా అందరూ ఆటపాటలతో హెూరెత్తించారు. హెూలీ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మహిళల తో కలసి డ్యాన్స్ లో పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం సభ్యుడు ఈటెల రాజేందర్ కూడా హాజరై హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న సంస్కృతులు కలిగిన వారందరూ సాంప్రదాయాన్ని జోడిస్తూ హెూలీ వేడుకలను అనుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ అగర్వాల్ , భరత్ రెడ్డి ,రవి, బసవరాజ్, విజయవర్ధన్ రెడ్డి చారి , శ్రీకాంత్ నరేష్ మిట్టల్, కరిందర్ సింగ్, సింగ్ మా నాయకులు మాణిక్య రెడ్డి, మహిపాల్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి మరియు కాలనీ వారు పాల్గొన్నారు.

**బోయిన్పల్లిలో మల్లారెడ్డి క్యాంప్ ఆఫీసులో**

మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఎమ్మెల్యే మల్లారెడ్డి అల్లుడు కొడుకు కార్యకర్తలు మనుమలు మనుమరాంలతో కలిసి డీజే శబ్దాలకు డాన్స్ చేశారు . మార్చి 29 తమకు వివాహమై 49 సంవత్సరాలు కావలసింది గనుక వచ్చే సంవత్సరం 2026 మార్చు నాటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంవత్సరం పాటు వివాహ వేడుకలు జరుపుకొని నట్లను స్పష్టం చేశారు. హెూలీ వేడుకల్లో మల్కాజ్గిరి శాసనసభ్యులు మరియు రాజశేఖర్ రెడ్డి , బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ ఇతర నాయకులు కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు

# కెపిహెచ్బిలో జరిగిన గొలుసు దొంగతనంలో నిందితుడి అరెస్టు

■ మంగళ సూత్రం, ద్విచక్ర వాహనం, మొబైల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు













**కూకట్‌పల్లి, మార్చి 14, (నవభూమి ప్రతినిధి) :** విలాసవంతమైన జీవితం గడపాలనే ఆశతో సులువుగా డబ్బు సంపాదించాలనే కోరిక తో ఓ వ్యక్తి చైన్ స్నాచింగ్ కు పాల్పడి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈనెల 12వ తారీఖున పొద్దు పొద్దున్నే ఓ దుండగుడు ఇంటి లోపలికి ప్రవేశించి మహిళా మెడలో ఉన్న మంగళ సూత్రాన్ని బలవంతంగా తెంపుకొని పరారైన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఎట్టకేలకు నిందితుడు పోలీసులకు చిక్కాడు. ఈ సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డి సి పి కె. సురేష్ కుమార్ నిందితుడి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఉప్పు సాయి తేజ (26) నగరానికి వచ్చి, కెపిహెచ్ బీ కాలనీలో నివాసం ఉంటూ రాపిడో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. బెట్టింగ్ వ్యసనానికి అలవాటు పడిన సాయి తేజ..వచ్చిన జీతం సరిపోకపోవడంతో సులువుగా డబ్బు ఎలా సంపాదించాలని ఆలోచించి దొంగతనాలను ఎంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 12వ తేదీన కెపిహెచ్ బీ కాలనీ టెంపుల్, బస్ స్టాప్, 3వ ఫేజ్ వద్ద ఉదయం ఓ మహిళ ఇంటిముందు వాకిలి ఊడుస్తుండడాన్ని గమనించాడు. నిందితుడు మంకీ క్యాప్ ధరించి, ఆమె వద్దకు వెళ్లి దాహమేస్తుందని, మంచి నీళ్ళు బాటిల్ చేతికి ఇచ్చాడు. దీంతో సదురు మహిళ మానవతా దృక్పథంతో నిందితుడు ఇచ్చిన బాటిల్ ను ఇంట్లోకి తీసుకెళ్లి, వాటర్ నింపి తీసుకొచ్చే క్రమంలో ఆమె మెడలో ఉన్న మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కెపిహెచ్ బీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు సాంకేతిక ఆధారాలు సేకరించి, నిందితుని గుర్తించారు. శుక్రవారం అతన్ని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి తులం విలువ గల మంగళసూత్రాన్ని, ద్విచక్ర వాహనం, మొబైల్ ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కెపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. కాగా ఈ కేసులో చకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న డి ఐ కే. రవికుమార్, డి.ఎస్.ఐ అబ్దుల్ సమద్, క్రైమ్ టీమ్ లతో పాటు..పోలీస్ కానిస్టేబుల్ ఎలియా పాల్ (3855), ఆనంద్ రెడ్డి (5397), రఘురామ్ (10639) లను డిసిపి సురేష్ కుమార్ అభినందించి, వారికి అవార్డులను ప్రకటించారు.

## ఐయన్‌టియుసి అధ్యక్షులు కర్క నాగరాజుని సన్మానించిన రాచమల్ల శేఖర్ గౌడ్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 14:** కూకట్పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు గా పదవి బాధ్యతలు చేపట్టిన కార్మిక నాయకులు కర్కనాగరాజు ని తన కార్యాలయం లో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు రాచమల్ల శేఖర్ గౌడ్ మరియు మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి ఉపాధ్యక్షుడు నర్సింహా యాదవ్.అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక నేత దివంగత నేత పిజెఆర్ ను ఆదర్శనంగా తీసుకొని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాట చేస్తున్న కర్క నాగరాజు ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్, శ్రీనివాస్ గౌడ్,చక్రవర్తి, జగన్,కర్క మహేష్,రమేష్ పాటిల్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించటం మన సంప్రదాయం

### కళావేదికపై ప్రదీప్ చంద్ర ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా కళాపోషకులు డాక్టర్ వి.రామదాసు మూర్తి 90వ జన్మదిన వేడుకలు

**ఖైరతాబాద్ ,మార్చి 14 (నవభూమి ప్రతినిధి)-** తల్లిదండ్రులను గౌరవించాలి మన సం ప్రదాయమని కానీ ప్రస్తుత సమాజంలో అద యూ టి హెచ్ ఐ లోపిస్తుందని పలువురు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం కళావేదికపై ప్రదీప్ చం ద్ర ఈవెంట్స్ ఆధ్వర్యంలో కళాపోషకులు డాక్టర్ వి.రామదాసు మూర్తి 90వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ మాట్లాడుతూ.. గురు వులను, తల్లిదండ్రులను గౌరవించే పరిస్థితి ప్రస్తుత సమాజంలో కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కళా ప్రముఖులు వడ్ల కొండ వెంకటరావుకు పురస్కారాన్ని అందజేశారు. అంతకు ముందుకార్యక్రమంలో దైవాజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. 'ఓ నాన్న నీ మనసే వెన్న' అనే శీర్షికపై నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుం ది. ఈ కార్యక్రమంలో ఎస్ బీఐ విశ్రాంత అధికారి డాక్టర్ సీహెచ్. త్రినాథరావు, ఫౌండేషన్ సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు వి.ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఆర్ రెసిడెన్సీలో కన్నుల పండుగగా హెూలీ సంబరాలు

**కూకట్‌పల్లి, మార్చి 14, (నవభూమి ప్రతినిధి) :** హెూలీ పండుగ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో గల బిఎంఆర్ రెసిడెన్సీలో శుక్రవారం హెూలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. డీజే పాటలతో నృత్యాలు చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు జల్లుకుంటూ ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం అపార్ట్ మెంట్ లో అన్న సమారాధన



కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి, చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్‌లో వైన్స్‌లో దొంగతనానికి వచ్చి వాచ్‌మెన్‌ను హత్య చేసిన దుండగుడు

- నిందితుని అరెస్టు చేసి నగదు, మద్యం భాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- 24 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులను అభినందించిన డిసిపి శ్రీనివాస్





**రాజేంద్రనగర్, నవభూమి మార్చి 14-** షాబాద్‌లో వైన్స్ తో దొంగతనానికి వచ్చి శబ్దానికి లేచిన వాచ్మెన్ హత్య చేసిన నిందితుడిని రాజేంద్రనగర్ జోన్ పోలీసులు 24 గంటల్లోనే హత్య కేసును ఛేదించడం జరిగిందని రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ లో గురువారం రాత్రి సమయంలో దొంగతనానికి వచ్చిన నరేందర్అర్ధరాత్రి సమయంలో వైన్స్ గోడ పగలగొట్టి లోపలికి వెళ్లి గోడ బద్దలు కొడుతుండగా శబ్దానికి నిద్రలేచిన వాచ్ మెన్ భిక్షపతిని అడ్డుగా వచ్చిన బిక్షపతిపై మద్యం బాటిళ్లతో తలపై దాడి చేసి హత్యకు నిందితుడు పాల్పడ్డాడు అని తెలిపారు.ఆపై 40000 రూపాయల నగదుతో పాటు మద్యం బాటిళ్లు చోరీ చేశారని.వైన్ షాప్ నిర్వాహకుల ఫిర్యాదుతో పోలీసు రంగంలోకి దిగడం జరిగిందన్నారు.

నిందితుడు నరేందర్‌ను అరెస్ట్ చేసి , అతని వద్ద నుంచి 29వేల రూపాయల నగదు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందుదని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.24 గంటల్లో హత్య కేసును చేధించిన సిబ్బందిని డిసిపి శ్రీనివాస్ అభినందించారు

## డైవర్షన్ రాజకీయాలు చేస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** నగరంలోని రవీంద్రభారతి లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్ల పాటు శాంతియుత ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు ప్రజలతో ఎన్నుకోబడి బంగారు రాష్ట్ర సాధనకై కృషి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై వారి చావు కోరుతూ అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్ర ప్రజలు, కెసిఆర్ అభిమానుల ఆత్మాభిమానాన్ని కించపరిచేలా రెచ్చగొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు సంయమనాన్ని కోల్పోవద్దని కాలమే వారికి సరైన బుద్ధి చెబుతుందని, కెసిఆర్. తెలంగాణ సమాజంతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని వారు తెలిపారు. తమ స్వార్ధ చిల్లర రాజకీయాల కోసం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తమ స్వార్థం కోసం ఎదుటి ఎదుటివారి నాశనాన్ని కోరుకునే నైజాన్ని, ముఖ్యమంత్రి మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం సిగ్గుచేటని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను, కెసిఆర్ అభిమానులను, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలను తీవ్ర మన వేదనకు గురిచేసాయని, తమ స్వార్ధ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు వరం

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, మార్చి 14, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ చెందిన గంశత్ రౌత్ కి రూ.60,000ల చెక్కు మంజూరైనవి. అట్టి చెక్కును శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపదలో ఉన్న వారికి సీఎం సహయ నిధి అపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కూకట్ పల్లి ఏం సి డైరెక్టర్ అరుణ్, బోయిన్ పల్లి ఏం సి డైరెక్టర్ అస్లాం, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా హోలి వేడుకలు

**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో కుత్బుల్లాపూర్ లోని కుత్బుల్లాపూర్ ,జీడిమెట్ల, చింతల్, ఫాపూనగర్ గాజుల రామాపురం , జగద్గిరిగుట్ట ,సూరారం, కొంపల్లి దూల పల్లి, బహుదూర్ పల్లి దుండిగల్, డి పోచంపల్లి గాగ్లిపూర్, బౌరంపేట బాచ్ పల్లి నిజాంపేట్,ప్రగతి నగర్,,స్మృతి చాలా గొప్పది తెలంగాణ రాష్ట్ర. ప్రధాన కార్యదర్శి ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట,మాజీ కౌన్సిలర్ వరమ్మ క్యాంపు కార్యంలో ఘనంగా హోలీ ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఐలయ్య గౌడ్‌ఈ హోలీ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ వరమ్మ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు జనార్ధన్ కాంగ్రెస్ నాయకులు బండి యాదగిరి రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ కొండ మహేష్ గర్జన భేటీ గోపాల్ నేత ఏం ప్రభాకర్ ఎల్లయ్య జయ రాములు తదితరులు పాల్గొని ఉత్సవాన్ని జరుపుకున్నారు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతి చాలా గొప్పది అని అన్ని మతాలు కలిసి ఆడుకునే హోలీ పండుగ అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఫలాలు అందరికీ లిపలువురు జిహెచ్‌ఎంసి కార్మికులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంరావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో దేవేందర్ నగర్ ప్రాంగణ ఈరోజు హోలీ పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ దేవాలయం లో లిబిజెపి నాయకులు గాజులరామారం గౌరవ కార్పొరేటర్ రావుల శేషగిరి గారితోలి మార్వాడి సోదరులు అందరూ కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ నారాయణ ప్రభాస్ కుమార్ డాలి రాజు చిన్న మురళి ఈశ్వర్ రంగా దాసు శంభు వెంకట్ గోవింద్ బబ్బులు పాల్గొన్నారు.హోలీ శుభాకాంక్షలు తెలియజేయడమైనది అన్నారుబౌరంపేట్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలుఅందరిని కలుపుకొని అందరితో కలిసి ఆనందం గా హోలీ సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి నాయకులు గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాం రెడ్డి, ఆర్ నర్సింహా చారి,వై జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అందె అశోక్,సిద్ధం శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు బీ లక్ష్మరెడ్డి,బొక్క జీవన్ రెడ్డి,నాసి శ్రీపాల్రెడ్డి, గోనెఅనంతరెడ్డి, కమ్మరి శ్రీనివాస్,బాలకృష్ణ, నాగశేషులు, కోల సూర్య ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్ సురేందర్ రెడ్డి, ఆకుల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు











# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్ఎస్ దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్, వి గౌతమ్ నేడు నిజాంపేట్న నగరపాలక సం॥ కార్యాలయమునకు విచ్చేసి ప్రస్తుత ఎల్ఆర్ఎస్ చార్జీల పై 25% రిబేటు పథకం అమలు అవుతున్న తీరును సమీక్షించినారు విషయంలో 2 దరఖాసుదారులకు ఫీజు చెల్లించమని నోటీసులు పంపగా 2116దరఖాస్తుదారులు నేటి వరకు కట్టి ఉన్నారు. ఫీజు కట్టిన వారిలో ఇప్పటికే 146 మంది దరఖాస్తుదారులకు ఉత్తర్వులు కూడా జారీ చేసి ఉన్నారు. ఇట్టి విషయమై కలెక్టర్ ఇంకనూ ఈ పథకం విషయమై దరఖాస్తుదారులతో రోజు ఫోనులు సంప్రదించి అందరూ కూడా ఈ యొక్క రిబేటు ఉపయోగించుకొని లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని ఇంకా సాంకేతికంగా ఏవైనా సమస్యలు ఉన్నా కూడా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా వార్డ్ ఆఫీసర్ల భాగస్వామ్యం ఇందులో క్రియాశీలకంగా ఉంటుంది కావున వారు కూడా బాగా నిమగ్నమే నిమగ్నమై పనిచేయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ సావేర్ అలీ మేనేజర్ పవన్ కుమార్ రెవెన్యూ ఆఫీసర్ రమేష్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు అందరూ కూడా పాల్గొన్నారు

# హోలీ అనేది స్నేహం ఐక్యత ఆనందానికి సంకేతం

### వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్ పల్లి, మార్చి 14, (నవభూమి ప్రతినిధి) :** హోలీ అనేది స్నేహం, ఐక్యత, ఆనందం యొక్క సంకేతం అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా వారి నివాసం వద్ద స్థానిక మహిళలు, పిల్లలు, శానిటేషన్ సిబ్బందితో కలిసి హోలీ వేడుకలలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పండుగ కుల మతాలు అనే తేడా లేకుండా..అంతులేని ఉత్సాహం ప్రేమానురాగాలతో, చిన్న పెద్ద మర్చిపోతూ జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రేమ ఐక్యతను పెంపొందించేలా ప్రకృతి సిద్ధంగా తయారైన రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితం హోలీ పండుగ లాగా రంగుల మయం కావాలని కోరారు.

# రామ్ రెడ్డి నగర్ భారీ మొత్తంలో మద్యాన్ని పట్టుకున్న ఎస్ఓటి పోలీసులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లో బెల్ట్ షాపులో అక్రమంగా అమ్ముతున్న భారీ మొత్తంలో మద్యాన్ని పట్టుకున్న ఎస్వోటీ పోలీసులు ఎస్ఓటి పోలీసులు గంట గడుస్తున్నా మీడియా ప్రతినిధులకు సమాచారం ఇవ్వని వైనం మొత్తం ఎంత పట్టుబడిందో తెలియాల్సి ఉంది. రామ్ రెడ్డి నగర్ లోని ఆటో స్టాండ్ పక్కన గల షాప్ వెనకాల మద్యం దందా జోరుగా కొనసాగుతున్న వైనం




# పండుగ రోజు రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకులు గొల్ల జాన్, సిఎం,మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతే సహించేది లేదు



**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్న. సిఎం దిష్టిబొమ్మను దహనం చేయడం మీకు ఎంతవరకు న్యాయం ఎందుకంటే గతంలో మీరు 1సంవత్సరాలు ప్రభుత్వం నడిపించారు. అప్పుడు ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారు తెలంగాణ రాష్ట్రానికి తెలుసు అట్లాగే నియంత్రణ పాలన మీరు కొనసాగించారు ఒకసారి మీరు ఆత్మ పరిశీలనచేసుకోవాలని కోరుతున్నాం. ఈరోజు మీరు వేస్తున్న ఈ గంతులు ఆ పాటలు ఇటువంటి శాస్టల్ వల్లనే మిమ్మల్ని ప్రజలు ప్రభుత్వం నుండి బయటకు పడేశారు ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు ప్రతిపక్షం కాబట్టి ప్రజల సమస్యలను ప్రజాపాలన ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాలని ఇంకొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ని అలాగే మిగతా మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదు ఖబర్దారని హెచ్చరించారు.

# హోళీ రంగులలో మునిగితేలిన చిన్నారి కోరని అక్షయ





**హైదరాబాద్ మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** దేశంలో హోలీ సంబరాలు ఆకాశాన్ని అంటాయి. చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా ఓ రకంగా చెప్పాలంటే ప్రపంచ పటం లోని భారతదేశం ఈరోజు సప్త వర్ణాలలో తడిసి ముద్దయ్యింది. దేశంలోని ఏ నగరానికి తగ్గని రీతిలో హైదరాబాద్ హోలీ కోలాహారంతో రంగుల మయమయ్యింది. పిల్లలు పెద్దలు ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో రంగు రంగుల నీళ్లతో వీధుల్లోకి వచ్చి ఒకరిపై ఒకరు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. శంషాబాద్ లోని సిద్ధాంతి గ్రామానికి చెందిన కోరని తార కిరణ్ కుమార్ ల గారాలపట్టి కోరని అక్షయ రంగులు చేతబట్టి తోటి పిల్లలతో హోళీ సంబరాలలో మునిగితేలి తల్లిదండ్రులను సంతోషపరిచింది. చిన్నారి తొలిగా రంగులు చేతబట్టి తన తోటి పిల్లలతో చేసిన అల్లరి చూసిన వాళ్లంతా ముచ్చట పడ్డారు. చుట్టుపక్కల వాళ్లే కాదు మనం కూడా కోరని అక్షయకు హోలీ పండుగ సంబరాల శుభాకాంక్షలు తెలియజేద్దాం

# చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ

### హోలీ సోదరుభావాన్ని పెంచుతుంది

### విశ్వశాంతిలో హోలీ వేడుకలు

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 14 :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ. హోలీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం... ఒకరి ముఖానికి ఒకరు రంగులు పూసుకుని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు హోలీ సందడి చేశారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహితులతో కలిసి ఉత్సాహంగా రంగులతో ఆడుకున్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా ఐక్యత, సోదర భావం చాటుకున్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ ప్రజలను ఏకం చూస్తుందన్నారు. హోలీ పండుగ విశిష్టతను వివరించారు. హిరణ్య కశ్యపుడు అనే రాక్షస రాజు బ్రహ్మ దేవుని వరం చేత దృష్ట అహంకారిగా మారి తన కుమారుడు ప్రహ్లాదుడుతో సహా ప్రజలను హింసించిన తీరును వివరించారు.

నవభూమి


## చిరాగ్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - మార్చి 14:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చిరాగ్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు..అనంతరం మహమ్మద్ అజార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... మన దేశం సర్వ కులాల సమ్మేళనం అని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర,సోదరీమణులు ఉపవాసాలు ఉండి అల్లా అనుగ్రహాన్ని పొందుతారనికొనియాడారు..కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న యువతి,యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, సయ్యద్ జాంగిర్ హుస్సేన్,ఎండి మాక్బుల్, ఎండి యూసుఫ్, ఎండి మన్నాన్,ఎండి అజార్,ఎండి మజార్ హుస్సేన్,ఎండి యూనూస్ గార్లతో పాటు పాల్గొన్నారు

## ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### వేడుకలకు హాజరైన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్‌పల్లి, మార్చి 14, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖం, బలిజేపల్లి శంకర్ రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో మెడికల్ మాఫియా

- రోగులను పీల్చి పిప్పి చేస్తున్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు
- చివరి నిమిషంలో చేతులెత్తేస్తున్నారు
- రోగిని బయటకు తరిమేస్తున్నారు
- అంబులెన్సు వెళ్లే దారిలేని ఆసుపత్రులు
- పేరుకే మల్టీ స్పెషాలిటి
- అంతా డొల్ల

**కొత్తగూడెం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా కేంద్రం. పారిశ్రామిక ప్రాంతం. అమాయక గిరిజనులు చుట్టుపక్కల అధికంగా ఉండే ప్రాంతం. దీనితో కొన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్ ఆసుపత్రులు కొత్తగూడెం పై దృష్టి సారించాయి. దారిలేకున్నా, ఆ ఆసుపత్రి కి అంబులెన్సు వెళ్లే అంత మార్గం లేకున్నా కూడా గల్లీల్లో సైతం అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతులు ఇస్తున్నారు. కొత్తగూడెం లో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు రోగులను అందిన కాడికి దోచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయిన పట్టించుకునే వారే కరువయ్యారన్న విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. అందమైన ప్రకటనలు బ్రోచర్లు తో మేనేజ్మెంట్ హాస్పిటల్ కొత్తగూడెంలో వెలిశాయి. మల్టీ స్పెషాలిటీ బోర్డులతో దర్శనమిస్తున్న ఈ ఆస్పత్రిలో ఆ స్థాయి వైద్యం ఉండడం లేదు. కనీసం డాక్టర్ లు ఉండటం లేదు. ఆపరేషన్ థియేటర్లు లేకున్నా కూడా మల్టీ స్పెషాలిటీ పేరుతో వైద్యం మమా అనిపిస్తున్నారు. ఎటువంటి వైద్య పరికరాలు,వైద్యులు ఆపరేషన్ థియేటర్లు,నిష్ణాతులైన సిబ్బంది లేకపోయినా వైద్యం పై అవగాహన లేకుండానే తూతూ మంత్రంగా కేవలం పెట్టుబడులు పెట్టి తిరిగి సంపాదించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇందులోకి వచ్చిన రోగిని అందిన కాడికి దండుకుంటున్నారు. ఉన్నతాధికారులు కూడా ఈ ఆస్పత్రులపై దృష్టి పెట్టకపోవడంతో వారు ఆడింది ఆటపాడింది పాటగా కొనసాగుతుంది. రోజుకు ఆసుపత్రిలో రోజుకు ఓ పంచాయతీ సెటిల్మెంట్ 30 వేల బిల్లు అయితే లక్షల్లో బిల్లు వేయడం దాన్ని తగ్గించుకుంటూ వచ్చే చివరికి రూ 50 వేలు అయినా వసూలు చేయడం ఇదంతా షరా మామూలుగా మారిందన్న విమర్శలున్నాయి. కొత్తగూడెంలో మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని చెప్పుకోవాలి.

మరికొన్ని ఆసుపత్రిలో ఆర్ఎంపీ లపై ఆధారపడడం, ఆర్ఎంపీలను ఏజెంట్లుగా పెట్టుకొని పేషంట్లను వారి ద్వారా రప్పించుకోవడం, మరి కొన్ని ఆసుపత్రిలో బయట నుండి డాక్టర్స్ ని పిలిపించి వైద్యం చేయించడం, వారు సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం,అత్యవసర, ఆపద సమయాల్లో వచ్చిన వారిని దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.సరైన ఫిజియో థెరపిస్ట్ లేకుండానే ఈ ఫిజియో థెరపీ కూడా చేసేస్తున్నారు. పగలైతే ఒక రేటు, రాత్రి అయితే మరో రేటు ఉన్నట్టు బిల్లు చేస్తున్నారు. ఆఖరికి సరైన వైద్యం అందక అటు డబ్బులు ఇటు ప్రాణాలు పోయి శవమును ఇంటికి పట్టుకెళ్లే పరిస్థితి ఉంది. రోగి రాగానే అడ్వాన్సుగా రూ.20 నుండి రూ.30 వేలు కట్టించుకొని రెండు మూడు రోజులు కాలయాపన చేస్తూ బిల్లు పెంచుకుంటూ పోయి రోగి కుటుంబ సభ్యులకు సరైన సమాచారం ఇవ్వకుండా వైద్యం అందించకుండా, ఆఖరి నిమిషంలో ఖమ్మం, హైదరాబాద్ రిఫర్ చేసే చేతులు దులుపుకుంటున్నారు. బ్రతుకు జీవుడా అంటూ రోగిని తీసుకొని కుటుంబ సభ్యులు అంబులెన్స్ కి వేల రూపాయలు తగలబెట్టి వెళ్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు విడుస్తున్న సంఘటనలు ఉన్నాయి. కొత్తగూడెం మెడికల్ మాఫియాపై కలెక్టర్ సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తరచూ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై డి ఎం హెచ్ ఓ కు ఫిర్యాదులు అందుతున్నాయి.ఆసుపత్రి వద్ద కొంచెం ఆందోళన మొదలువ్వగానే పోలీసులు రక్షణగా వస్తున్నారు.

# ఏజెన్సీ గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

- మద్యం వ్యాపారుల నయా దందా
- మద్యానికి బానిస అవుతున్న గ్రామీణ యువత
- బెల్ట్ షాపుల రద్దుకై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరిగేనా...?
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**ములకలపల్లి మార్చి 14 నవభూమి:** మండలంలో వైన్ షాపు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి,బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న పరిస్థితి ములకలపల్లి మండల కేంద్రంలో నెలకొంది.మండల పరిధిలో ములకలపల్లి లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపుగా,జగన్నాధపురం లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపు గా మొత్తం నాలుగు షాపులకు బదులు రెండు మద్యం దుకాణాల ను మద్యం వ్యాపారులు నడిపిస్తూన్నారు.ములకలపల్లి మండల కేంద్రం ఉండాల్సిన వైన్స్ షాపులు కిలోమీటర్ల దూరం ఉండటంతో మద్యం ప్రియులు ఇబ్బందులు పడుతున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.వైన్స్ దుకాణాలను గ్రామానికి దూరం ఉంచి,మండల కేంద్రం లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూన్నారని,బెల్ట్ షాపులను ఆశ్రయించడం వల్ల ఒక మద్యం బాటిల్ పై 20 నుంచి రూ 30,ఫుల్ బాటిల్ కి రూ 50 నుండి 100 రూ వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియుల నుంచి ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.మండలం లో ఉన్న నాలుగు మద్యం దుకాణాలు సిండికేట్ అయ్యి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ప్రియుల జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం దుకాణాల వ్యాపారుల దందా జోరుగా సాగుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా పూసుగూడెం, పోగళ్ళపల్లి, తిమ్మంపేట, చాపరాళ్లపల్లి ఇతర ప్రాంతాల్లో స్టాక్ ఏర్పరచుకొని మద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు విసృతంగా తరలిస్తున్నారు.మండలంలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు లో బెల్ట్ షాపులు ఏర్పాటు తో వైన్స్ షాపుల యాజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ మద్యం వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం ప్రియులు బెల్ట్ షాపుల యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నిస్తే మా వద్ద వైన్స్ షాపుల యాజమాన్యం క్వార్టర్ కి 10 రూ నుంచి 100 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మేము తక్కువ రేటుకు ఇస్తే నష్ట పోతామని హెచ్చరిస్తూ బెల్ట్ షాపుల యాజమాన్యల అగాడాలు ఇంత అంత లేవని పలువురు వాపోతున్నారు.వైన్స్ షాపులలో దొరకని మద్యం బాటిల్ లు బెల్ట్ షాపులలో దర్శనమిస్తాయని ఇదేక్కడి న్యాయం అని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఎనీటైం బెల్ట్ షాపులలో మద్యం దొరుకుతుందని 24 గంటలు పాటు బెల్ట్ షాపులు తెరిచి దర్శనమిస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు.బెల్ట్ షాపుల వద్ద అనేక సందర్భాల్లో గొడవలైన సందర్భలు ఉన్నాయి.బెల్ట్ షాపుల దోపిడీ పై ఎవరైన పిర్యాదు చేస్తే,ఇదివరకు కొంతమంది ఎక్సైంజ్ పోలీసులు నిర్వాహకులకు సమాచారం ఇచ్చి నామమాత్రపు దాడులు చేసేవారు.ఆ తర్వాత వారి నుంచి మామూళ్లు వసూలు చేసి బెల్ట్ దందా కు సపోర్ట్ చేస్తున్నారని పలువురు స్థానికులు వాపోతున్నారు.దీంతో నిర్వాహకులు ఎలాంటి భయం లేకుండానే దందా జోరుగా సాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో బెల్ట్ షాపులు క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు.జోరుగా మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నా బెల్ట్ షాపులను తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను క్లోజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తూన్నారు.బెల్ట్ షాపులను నియంత్రించేందుకు టాస్కోర్స్ పోలీసులు రంగంలోకి దిగి బెల్ట్ షాపుల పై మెరుపు దాడులు నిర్వహించాలని క్వార్టర్ అదనంగా పైసలు వసూలు చేస్తున్న వైన్ షాపు వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు